క్లుప్తంగా

ధ్యానం శక్తివంతమైనది



పౌర్ణమి ధ్యాన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రబోధ్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ధ్యానం వల్ల మానసిక ప్రశాంతత పొందవచ్చని పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ప్రతినిధి ప్రబోధ్ తెలిపారు. పిరమిట్ స్పిరిచ్యువల్ సొసైటీ మూవ్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో పౌర్ణమి ధ్యాన కార్యక్రమం స్థానిక ఒన్‌టౌన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌర్ణమి రోజు గంట సేపు చేసే ధ్యానం సాధారణ దినాల్లో మూడు గంటల పాటు చేసే ధ్యానంతో సమానమన్నారు. ధ్యానం చేయడం ద్వారా అన్ని శారీరక అనారోగ్య సమస్యలతో పాటు మానసిక, ఆర్థిక సమస్యలను ఎదుర్కొనే శక్తి నిస్తుందన్నారు.

లక్ష్య సాధన దిశగా యువత కృషి చేయాలి



ప్రతిభ చూపిన విద్యార్థినికి బహుమతి అందిస్తున్న అతిథులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): యువత విద్యార్థి దశలో ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటిని సాధించే దిశగా విశేష కృషి చేయాలని సీఆర్ఆర్ విద్యా సంస్థల పాలక మండలి కార్యదర్శి ఎంబీఎస్‌వీ ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీఆర్ఆర్ మహిళా కళాశాలలో 36వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాలకమండలి ఉపాధ్యక్షుడు వీవీ బాలకృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థినులు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ అంశాల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ పీ. శైలజ, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, యాజమాన్య ప్రతినిధులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్ల సంక్షేమానికి పాటుపడాలి



సమావేశంలో భాగంగా సీఐడీ స్పెషల్ పీపీ రాజేంద్రను సత్కరిస్తున్న న్యాయవాదులు

ఏలూరు (టూటౌన్): ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్ల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.తిరుపతి స్వామి అన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలోని న్యాయవాద గుమస్తాల హాలులో మంగళవారం నిర్వహించిన అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అభివృద్ధి కోసం పలు నిర్ణయాలపై చర్చించారు. అనంతరం ఇటీవల సీఐడీ స్పెషల్ పీపీగా నియమితులైన మాండ్రు రాజేంద్రను ఘనంగా సత్కరించారు. లోక్ అదాలత్‌లో అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్‌గా నియమితులైన తాళ్ళూరి మధును సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కె.రాజబాబు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, రెండో ఏడీజే కోర్టు ఏపీపీ సీహెచ్ రాజేంద్ర ప్రసాద్, సీనియర్ అడ్వకేట్ సీహెచ్ఎస్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ విద్యతో కుటుంబాల్లో వెలుగు

- మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ పథకాలు దోహదం
- ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్



ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్త్రీ విద్యనభ్యసించి, సంపాదించడం ప్రారంభమయ్యాక ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నిండాయని ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. మంగళవారం స్థానిక సీఆర్ఆర్ ఫార్మస్యూటికల్ సైన్సెస్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళా సాధికారత సాధ్యం కావాలంటే మహిళలందరికీ చదువు ముఖ్యం అన్నారు. మహిళా చట్టాలు, హక్కులు కాలరాసే వారిని నిలదీయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్య కోసం, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ సందర్భంగా మేయర్‌ను కళాశాల యాజమాన్యం శాలువా కప్పి, మెమొంటోతో సన్మానించారు. తొలుత కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. స్థానిక కార్పొరేటర్లు అన్నపనేని భారతి రవి, గూడూరి ఆదిలక్ష్మీ ప్రసాద్, కళాశాల కరస్పాండెంట్ ఎం.రాజా రామ్మోహన రావు, ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

సీఆర్ఆర్ అటానమస్ కళాశాలలో..

స్థానిక సీఆర్ఆర్ అటానమస్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖళాశాల ప్రిన్స్‌పాల్ కేపీ రామరాజు మాట్లాడుతూ సమాజంలో స్త్రీలకు లభించే గౌరవం, విలువలు, గుర్తింపు, నడవడిక మానవజాతి మనుగడను నిర్దేశిస్తుందన్నారు. కరస్పాండెంట్ కేఎస్ విష్ణుమోహన్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది ఈ అవార్డులను లెక్చరర్ ఐ. విజయలక్ష్మి, లైబ్రేరియన్ వీ. గీత, సీనియర్ అసిస్టెంట్ ఎన్. రాధికకు అందజేసినటట్టు తెలిపారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక సీఆర్ఆర్ ఫార్మసీ కళాశాలతో పాటు ఆదిత్య డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డీ. రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళా లెక్చరర్లను అభినందిస్తూ ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రాజా రామ్మోహన రాయ్ జీవిత చరిత్ర పుస్తకాలు, మహనీయుల జయంతులు, వర్ధంతులు తెలిపే క్యాలెండరర్లు బహూకరించారు. ఐద్వా నాయకులు పీ. హైమావతి, జీ. శారద, గుడిపాటి నరసింహరావు పాల్గొన్నారు.



మేయర్ నూర్జహాన్‌ను సన్మానిస్తున్న ఫార్మసీ కళాశాల ప్రతినిధులు



డీబీఆర్‌సీ ఆధ్వర్యంలో మహిళలను సత్కరిస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తులు



కేక్‌ను కట్ చేస్తున్న మహిళలు

మహిళలు హక్కులు సాధించుకోవాలి

ఏలూరు (టూటౌన్): ప్రతి మహిళ తన కుటుంబం నుంచే హక్కులు సాధించే ప్రక్రియను ప్రారంభించాల్సిన అవసరం ఉందని మెప్మా జిల్లా మిషన్ కో–ఆర్డినేటర్ మహాలక్ష్మి అన్నారు. స్థానిక నరసింహారావుపేటలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మహిళల హక్కులు సాధికారతపై మంగళవారం సదస్సు నిర్వహించారు. డీబీఆర్‌సీ జిల్లా కన్వీనర్ సింగవరపు జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మహిళలు తన తండ్రి ఆస్తిలో కొడుకుతో పాటు సమాన హక్కు సాధించుకోవాలన్నారు. వరకట్న సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఈ రెండు విషయాలు సాధించుకున్నప్పుడే సమాజంలో నూతన ఒరవడి చోటు చేసుకుంటుందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టి.అరుణ, మహాలక్ష్మి, జి.రాజ్యలక్ష్మి, సీతామహాలక్ష్మి, రజని, శ్యామల లకు డీబీఆర్‌సీ తరుపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తంగిరాల అరుణకుమారి, జి.ఝాన్సీరాణి, బి.సురేష్, కె.మరియమ్మ, మేరీ కమల పాల్గొన్నారు.

దేశ ప్రథమ పౌరురాలిగా మహిళ ఉండటం గర్వకారణం

ఏలూరు (టూటౌన్): దేశ ప్రథమ పౌరురాలిగా ఒక మహిళ ఉండటం మహిళా జాతికి ఎంతో గర్వకారణమని మొదటి అదనపు జిల్లా జడ్జి పి.మంగాకుమారి, శాశ్వత లోక్ అదాలత్ చైర్‌పర్సన్ ఎ.మేరీగ్రేస్ కుమారి అన్నారు. అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు సందర్భంగా స్థానిక న్యాయసేవా భవనంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన మహిళా న్యాయవాదుల సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ ఎన్నో అడ్డంకులను అధిరోహించి అత్యున్నత అభివృద్ధిని స్త్రీ సాధించిందని ఇదే పరంపర కొనసాగించాలన్నా. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా చట్టాలు, బాలల హక్కులపై సదస్సు

స్థానిక నారాయణ జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి మహిళా చట్టాలపై బాలల హక్కులపైన అవగాహన సదస్సును మహిళా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీలు ఇంటికే పరిమితం అనే భావనను తొలగించాలన్నారు. కళాశాల డీజీఎం పీ.శ్రీరాములు, కళాశాల డీన్ పీ.రమేష్, ప్రిన్సిపల్ సీహెచ్‌ఐ రాజు, ఏజీఎం పీ.శ్రీనివాసరావు, ప్యానల్ లాయర్ పీ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పురుషుల కన్నా మిన్నగా రాణిస్తున్న మహిళలు

ఏలూరు(మెట్రో): మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి ఎస్. భవాణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి కార్యాలయంలో మంగళవారం కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి ఆర్.వి.ఎస్.రామచంద్రరావు, డివిజినల్ పీఆర్ఓ సీహెచ్ దుర్గా ప్రసాద్, ఏవీ ఎస్‌సీహెచ్. రాంబాబు, డి. సౌరిప్రసాద్, టి. బాబూరావు, సంధ్యా కమల, ఎం. మల్లేశ్వరి, పి .శారద, రత్నం, రేష్మ మరియా, రామారావు పాల్గొన్నారు.

మహిళలకు సమాన హక్కులు కల్పించాలి



కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహిస్తున్న మహిళలు

ఏలూరు (టూటౌన్): మహిళలకు సమాన హక్కులు కల్పించాలని మహిళలపై వేధింపులు, దాడులు అరికట్టాలని చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని శ్రామిక మహిళా సదస్సు కోరింది. స్థానిక నర్సింహరావుపేటలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రామిక మహిళా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సదస్సు జరిగింది. ఐద్వా జిల్లా కన్వీనర్ పీ.హైమావతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ కే. విజయలక్ష్మి, మెప్మా ఆర్‌పీల జిల్లా కార్యదర్శి టీ.వెంకటరమణ, ఆర్టీసీ మహిళా ఉద్యోగుల సంఘం నాయకురాలు అరుణకుమారి, స్కూల్ స్వీపర్స్ యూనియన్ నాయకురాలు జే.స్వాతి, ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం సభ్యురాలు జీ.శారద, ఆశావర్కర్ల యూనియన్ నాయకురాలు శివశంకరి పాల్గొన్నారు. సదస్సు అనంతరం సీఐటీయూ జిల్లా కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు.

చెరువు భూముల పరిశీలన



జాలిపూడిలో చెరువు భూములను పరిశీలిస్తున్న ఈఓపీఆర్డీ సరళకుమారి తదితరులు

ఏలూరు రూరల్: కలెక్టర్ వై ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు మండలాధికారులు మంగళవారం గ్రామాల్లో చెరువు భూములు పరిశీలించారు. ఈఓపీఆర్డీ సరళకుమారి, ఎంఎస్ఆర్ఈజీఎస్ ఏపీఓ కిషోర్, కోటేశ్వర దుర్గాపురం వీఆర్వో జోషి, జాలిపూడి వీఆర్వో టి రాజశేఖర్ తదితరులు ఉదయం 11 గంటలకు భూముల పరిశీలన చేపట్టారు. కోటేశ్వరదుర్గాపురంలో సర్వే నంబర్ 542, 543లో సుమారు 2.58 ఎకరాల భూమి గుర్తించారు. బాబూఖాన్‌గూడెం రోడ్డు పరిసరాల్లో జాలి పూడి రెవెన్యూ పరిధిలోని 39 సర్వే నంబర్లలో 12.58 ఎకరాలు, మరో 41 సర్వే నంబర్‌లో 25.79 ఎకరాలు మొత్తంగా 40.95 ఎకరాల భూమి గుర్తించారు.

సుప్రీంకోర్టు ఆదేశాలు

ఆక్రమణకు గురైన చెరువు భూములు పునరుద్ధరించాలంటూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను జిల్లా అధికారులు అమలు చేస్తున్నారు. ఇందు కోసం మండలస్థాయిలో తహసీల్దార్, ఎంపీడీఓ, ఈఓపీఆర్డీ, కార్యదర్శి, వీఆర్వోలతో కమిటీలు వేసారు. ఈ కమిటీ సభ్యులు గ్రామాల్లో చెరువు భూములు గుర్తించి, ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తారు. ఈ నివేదిక ఆధారంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలాధికారులు ఉపాధి హామీ పథకంతో ఈ భూములన్నీ తిరిగి చెరువులుగా పునరుద్ధరించాల్సి ఉంది. ప్రస్తుతం జాలి పూడి, కోటేశ్వరదుర్గాపురంలో గుర్తించి భూములను కొన్నేళ్లుగా కొందరు వ్యక్తులు సాగు చేసారు. వీరికి అధికారులు నోటీసులు జారీ చేయనున్నారు.

భక్తిశ్రద్ధలతో క్షీర తిరుమంజనం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక అగ్రహారం భూ, నీళా సమేత జనార్దన స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ రాజ్యలక్ష్మీ తాయార్లకు క్షీర తిరుమంజనం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, నిత్యపూజలు, నిత్యహోమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ రాజ్యలక్ష్మీ తాయార్ల మహోత్సవ సేవా కమిటీ ఆధ్వర్యంలో అమ్మవార్లకు 108 కలశాలతో క్షీర తిరుమంజనం నిర్వహించారు. ఆలయ అర్చకులు వంగల పవన్ కుమార్ ఆచార్య విశేష పూజలు నిర్వహించగా, కార్యనిర్వహణాధికారి గుబ్బల రామపెద్దింట్ల రావు కార్యక్రమాలు పర్యవేక్షించారు.

అగ్రస్థానాల్లో మహిళలు

ఏలూరు(మెట్రో): ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు జిల్లా ఖజానా కార్యాలయం ఏలూరులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఖజానా శాఖ అధికారి టి.కృష్ణ హాజరై మహిళా ఉద్యోగులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సహాయక ఖజానాధికారిణి పి.ప్రేమావతి, జిల్లా సెక్రటరీ కప్పల సత్యనారాయణ, ట్రెజరర్ నెరుసు గణేశ్వరరావు, సీనియర్ ఉపఖజానాధికారులు పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

ఏలూరు టౌన్: ఏలూరు రైల్వే స్టేషన్ పరిధిలో సీతంపేటలో రైలుపట్టాల పక్కన గుర్తు తెలియని వ్యక్తి రైలు నుంచి జారిపడి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఏలూరు రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... సీతంపేటలో ట్రాక్ పక్కన గుర్తు తెలియని రైలు నుంచి జారిపడి తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలో ఉన్నాడు. 108 అంబులెన్స్‌లో ఏలూరు ప్రభుత్వ బోధనాసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆచూకీ తెలిసిన వ్యక్తులు ఎవరైనా ఏలూరు రైల్వే ఎస్సై డీ.నరసింహారావు సెల్ నంబర్ 94406 27572కు సంప్రదించాలని ఆయన కోరారు.

అసాంఘిక శక్తులపై నిఘా పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ, చిత్రంలో ఏఎస్పీ సూర్యచంద్రరావు

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లాలో అసాంఘిక శక్తులపై నిఘా మరింత పెంచాలని, పల్లెల్లో జూదాలతో ప్రజల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం పడేలా చేస్తోన్న నేరప్రవృత్తి కలిగిన వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ చెప్పారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులతో నేర సమీక్ష సమావేశాన్ని మంగళవారం చేపట్టారు. జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు ఆధ్వర్యంలో ఏలూరు, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, పోలవరం, కైకలూరు, నూజివీడు ఎస్ఈబీ పోలీస్ అధికారులతో పనితీరుపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నాటు సారా కేసుల్లో దర్యాప్తును మరింత వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నాటుసారా నిర్మూలనకు అధికారులు, సిబ్బంది నిరంతర కృషి చేయాలన్నారు. జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలను అరికట్టాలని, ఎస్ఈబీ అధికారులు చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్నీ నిశితంగా పరిశీలించాలన్నారు. పాఠశాల విద్యార్థుల నుంచీ కళాశాల, డిగ్రీ, ఇంజనీరింగ్ స్థాయి వరకూ గంజాయితో కలిగే అనర్థాలను వివరించాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ అమరబాబు, ఎస్ఈబీ సీఐ ప్రసాద్‌కుమార్, జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీనివాస రెడ్డి, ధనరాజ్ ఉన్నారు.

మహిళల రక్షణకు చట్టాలను పటిష్టం చేయాలి



తంగెళ్ళమూడి రాణినగర్ ప్రాంతాల్లో ప్రదర్శన నిర్వహిస్తున్న చుట్టల కార్మికులు

ఏలూరు (టూటౌన్): ప్రభుత్వాలు మహిళలకు రక్షణగా నిలబడాలని, చట్టాలను పటిష్టం చేయాలని పీఓడబ్ల్యూ నాయకులు ఎస్.అమ్మాజీ కోరారు. స్థానిక తంగెళ్ళమూడి రాణినగర్ ఏరియాలో పీ.పుష్ప అధ్యక్షతన మహిళా కార్మికుల సమావేశం మంగళవారం నిర్వహించారు. షాన్‌బీ, కుమారి, సరోజిని, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



ప్రేరణ కార్యక్రమంలో పాల్గొన్న సాంఘిక సంక్షేమశాఖ జేడీ మధుసూధనరావు

ఏలూరు (టూటౌన్): విద్యార్థుల భవిష్యత్తు పదో తరగతి ఉత్తీర్ణతపై ఆధారపడి ఉందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జేడీ ఎస్.మధుసూధనరావు అన్నారు. స్థానిక అమీనాపేటలోని సహాయ సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో ప్రతిభకు ప్రేరణ అనే కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి పరిధిలోని కొవ్వలి, కూచింపూడి, ఏలూరు బాలురు, బాలికల వసతి గృహాల్లో ఉన్న పదో తరగతి విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతిభ ప్రేరణ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. అధికారులు కె.త్రిమూర్తులు, పి.సురేష్ బాబు, బి.రామారావు, ఎస్.గోల్డెన్, కె.సత్యనారాయణ, జి.రాధ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఎమ్మార్పీఎస్ లక్ష్యం



ఏలూరు రెల్లికుల సెంటర్ వద్ద పాదయాత్ర చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఏలూరు రూరల్: వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరోపించారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ మాదిగల సంగ్రామ పాదయాత్ర ఏలూరు పెద్ద రైల్వేస్టేషన్ వద్దకు చేరుకుంది. పార్టీ నాయకులు మున్నంగి నాగరాజు, తనగల శేఖర్, బయ్యారపు రాజేశ్వరరావు, పసుపులేటి చిన్నబాబు తదితరులతో కూడిన పాదయాత్రకు కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మున్నంగి నాగరాజు మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం పార్లమెంటులో బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేసారు. ఏప్రిల్ 4న చేపట్టబోయే మహాపాదయాత్రకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు కందుల రమేస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, నాయకులు ర్యాలీ చేపట్టారు. ఇందులో నమ్మిన లక్ష్మీ, చవటపల్లి విజయ, నక్షత్రం మేరీ, అయినపర్తి మధుసూదనరావు, మేతర అజయ్‌కుమార్, ఇనుపనూరి జగదీష్ పాల్గొన్నారు.

ఏలూరు రేంజ్‌లో నలుగురు సీఐల బదిలీ

ఏలూరు టౌన్: ఏలూరు రేంజ్ పరిధిలో కృష్ణా జిల్లాలో నలుగురు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఏలూరు రేంజ్ ఐజీ జీ.పాలరాజు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం సాధారణ బదిలీల్లో భాగంగా సీఐలకు బదిలీ చేసినట్లు ఆయన తెలిపారు.

మచిలీపట్నం డీసీఆర్‌బీలో పనిచేస్తున్న సీఐ ఏవీఎస్ రామకృష్ణను ఏలూరు రేంజ్ (వీఆర్)కు, మచిలీపట్నం డీఎస్‌బీ–1లోని సీఐ కే.శివాజీని మచిలీపట్నం డీసీఆర్‌బీకి, ఏలూరు రేంజ్ (వీఆర్)లోని సీఐ జేవీ రమణను మచిలీపట్నం డీఎస్‌బీ –1కి, గుడివాడ 1 టౌన్ సీఐ కే.గోవిందరాజులును మచిలీపట్నం డీఎస్‌బీ –2కు బదిలీ చేశారు.



అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

అన్ని రంగాలలో ముందడుగు వేస్తూ మహిళా శక్తిని ప్రపంచానికి చాటిచెప్పుతూ.. ఆత్మ స్థైర్యం, మనోధైర్యంతో ముందడుగులు వేస్తున్న తోటి మహిళామణులకు, మహిళా అధికారులకు, మా సిబ్బందికి

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

కె.ఎ.వి.ఎల్. పద్మావతి, ప్రాజెక్ట్ డైరెక్టర్ ICDS, ఏలూరు, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఏలూరు

ఎ. పద్మావతి, CDPO, సూపర్ వైజర్స్ మరియు సిబ్బంది ICDS, ఏలూరు



అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

అన్ని రంగాలలో ముందడుగు వేస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నడుస్తూ దేశాభివృద్ధిలో మరియు కుటుంబ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న మా తోటి మహిళామణులకు, మహిళా అధికారులకు మా సిబ్బందికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

మహిళా శక్తిని లోకానికి చాటుదాం.. ఆత్మ స్థైర్యంతో ప్రతీ అవకాశాన్ని విజయంగా మలుచుకుందాం...

ప్రాజెక్ట్ డైరెక్టర్, సి.డి.పి.వో. లు మరియు సిబ్బంది

మహిళా శిశు సంక్షేమ శాఖ, ఏలూరు జిల్లా

టెండర్ ప్రకటన

శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, ఆర్.ఆర్.పేట, ఏలూరు నందు ఈ దిగువ ఉదహరించిన వస్తువులను సప్లయి చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.

క్ర.సం.	వివరము	కాలము	ధరావతు
1	[illegible]	[illegible]	[illegible]
2	[illegible]	[illegible]	[illegible]
3	[illegible]	[illegible]	[illegible]
4	[illegible]	[illegible]	[illegible]

[illegible]

శ్రీవారి సేవలో

[illegible]

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, జనరంగా ప్రకటనలు

శ్రద్ధాంజలి, సంస్మరణ, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలచిన వారు సంప్రదించండి.

ఏలూరు

99122 20559

95055 08399

96408 32693

Office mail : tpgadvt@gmail.com

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	32
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	26
ఏలూరు – బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	42
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	19.00	37

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్ఈఎల్	21.45	4820	20
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	21
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	25
ఏలూరు –జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	24
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	28
ఏలూరు – బీహెచ్ఈఎల్	22.15	34820	28
ఏలూరు –బీహెచ్ఈఎల్	09.00	4794	34
ఏలూరు – విశాఖపట్నం	12.00	4840	31
ఏలూరు –విశాఖపట్నం	22.00	4838	34
ఏలూరు – తిరుపతి	16.00	4830	33